తెల్లార్లేచి మొహం కడుక్కున్నాక రాఘవయ్య రాత్రి పగంకాల్చి బొడ్డులో పెట్టుకున్న చుట్టతీసి వెలిగించాడు. అది ఎంతకీ వెలక్కుండా అస్తమూనూ ఆరిపోతూ అతన్ని అల్లరి పెడుతోంది. అయినా దాన్ని నోట్లో పెట్టుకుని బాలుగుదమ్ములు పీలుస్తూ అరుగుమీద కూచుని వీధిలో నడిచే వాళ్లకేసి చూస్తున్నాడు. రోడ్డుమీద ఓయూల కొందరు చలిమంట వేయడానికి గడ్డి, చితుకులూ, తాటాకులు కుర్రాళ్లని పురమాయించి తెప్పిస్తున్నారు రాఘవయ్య మాత్రం గబుక్కున అరుగుమీద వున్న చెంబును చేత్తో పుచ్చుకుని ఇంట్లోకి వల్లిపోయాడు. అగ్గిపెట్టెనూ, పెట్లో దాచేసి దొడ్లో చుట్ట పూర్తిగా కాల్చేసి కాస్తుకుళ్ళింగాకడుక్కుని బయటింట్లో కాళ్లి చద్దన్నం తిని మళ్లీ ఓచాప అరుగుమీద పరుచుకుని కూచున్నాడు.

ఇంకా పూర్తిగా వెలుగురాలేదు. చలికాలం ఎముకలు కొరుక్కుతింటోంది. రోడ్డుమీద చలిమంట ఇంకా చెలగలేదు. ఎద్దుబళ్ళు మాత్రం సున్నపు బొట్లతో ప్రకాశించే చక్రాలతో గంతులేస్తూ ఎగిరిపోతున్నాయ్ "అగ్గిపెట్టున్నదాదోరా" చలిమంటేద్దామని కూచున్న మనుషుల్లో ఒకడడిగాడు రాఘవయ్యని.

"లేదురావాసులూ. ఏవిటీ" ఇంకా చలిమంట తయారవలేదూ? బొడ్డుణుంచి చుట్టముక్కేనా కాల్చలేదురా. ఏదీ మీరు మంటచేస్తే వెలిగించుకుందామని అనుకుంటున్నా. ఇంట్లో ఉన్న పెట్టెలో పుల్లలు నిన్నటితోటే అయిపోయాయ్. చూడండి అవచ్చేపోయేవాళ్ల వడిగిఅంటించండి" అన్నాడు రాఘవయ్య.

అగ్గిపెట్టె అడిగిన వాసులుకు ఒక్కసారిగా కోపం తాటె ప్రమాణాన్నొచ్చింది. చివాలున అక్కణ్ణుంచి లేచి వెళ్లిపోయాడు. దీపస్తంభం దగ్గర గుమిగూసివున్నవాళ్లు కుర్రాళ్లచేత ఇంతా చెత్త చెదారం తెప్పిస్తూ ఎదో లోకాభిరామాయణంలో మునిగిపోయారు. గడెల్ని తోలుకుంటూ కొందరు వెళ్లిపోతున్నారు. ఇంతట్లో ఓ బస్తా బుజాన్ని మోస్తూ తండ్రీ, పెద్దతట్ట చేత్తో పుచ్చుకుని ఆతనికొడుకూ ఆ వారిని చెట్టూంచే వాసులు వాళ్లనిఅపి వాళ్ల కుశలప్రశ్నలు విషయాలుఏవో మాట్లాడుతూంటారు. [illegible]

వారి [illegible] ఉంది. "ఇ[illegible] పంథం [illegible] చేసిన నిర్ణ[illegible] ముద్రాసు[illegible] ణమే అం[illegible] లనీ, ముద్ర[illegible] నరు రాష్ట్ర[illegible] ఉంటే మ[illegible] విగీ [illegible] అది [illegible]

కథానిక

చలిమంట

శ్రీవీరుబొట్ల సత్యనారాయణమూర్తి

రాఘవయ్యకి ఏమీ తోచడంలేదు. అసలే పొద్దున్నే చద్దన్నం తిన్నాడేమో చలి మరీ ఎక్కువైంది అతనికి. పానీ ఎండలోనే కూచుందామంటే ఇంకా ఎండరాలేదాయెను. కాస్త వొంటికి వెచ్చదనం కలిగిస్తుంది. చుట్ట కాలిస్తే బాగుండు నేమో అనుకున్నాడు. కాని పెట్టెలోఆటుమొన్న కొన్న చుట్టలన్నీ అయిపోయాయి. మళ్లీ కొనడానికి మనసొప్పలేదు. మంటవేద్దామని పోగయిన వాళ్లుకూడా బాతాఖానీలోపడి, మంటమాటే మరిచిపోయారు. రాఘవయ్య అరుగుమీద చాపతీసేసి పాచిట్లో వేళాడు. ఈలోపులో దొడ్లోనో ఏదో చప్పుడైంది. రాఘవయ్య పరుగెత్తుకుని దొడ్లోకి వెళ్ళాడు. కొబ్బరి ఆకులూ, మట్టలూ పడ్డాయ్. వాటిని పాచిట్లోకి తీసి కొచ్చాడు. ఈనెల్ని తీస్తే చీపురు కట్టు తోచచ్చిని తీయడం మొదలెట్టాడు.

"ఏంనూరన్నా అగ్గిపెట్టిగాని ఉన్నదా" ఇందాకా బస్తా బుజం మీద మోస్తూ వచ్చిన ఆసామినడిగాడు వాసులు.

"ఏలో పరదాకా చలిమంటేసుకుందామని కూచున్నాం. ఇందాకటి నుంచీ సుట్టకాలుతూ కాస్త అగ్గిపెట్టుస్నాదా అంటే కక్కూర్తిపడ్డాడు. నూడరా ఎట్లా గూకుని ఈన్నుడీ తిన్నాడో" వాసులు ఇందాకటి కోపం నూరన్న దగ్గిర వెళ్లగక్కాడు.

"ఓరేయ్ మన కెందుకులెద్దూ అతడు ఈనెలు తీసుకుంటేమనకేరా. నే ఇస్తాన్లే అగ్గిపెట్టి. ముందుమంటంటిలవండి. నేనుకూడా చలికాగుతాను - ఒక కూచోరా అబ్బాయ్ కాసేపు చలికాగి కళ్ళింట్లో పోదాం" నూరన్న అగ్గిపెట్టిచ్చాడు.

వాసులు కసితీరిగి "ఎలా నూత్తన్నాడో నూశావురా. మిడిగుడ్లేసుకుని. వాల్గాకులు లాక్కుర్రమ్మనవె హోయ్" అని సలహా ఇచ్చాడొకడు.

"ఒరేయ్ తప్పలోయ్" అన్నాడు నూరన్న.

పాచిట్లో కూచున్న రాఘవయ్య ఈమాటలు వినిపించటంతోటే ఆకులు దొడ్లో దాచేసి చాపచుట్టేసి అరుగుమీదకొచ్చి కూచున్నాడు. శ్వాజ్వల్యమూనంగా చలిమంట వెలిగిపోతోంది ఇందాకా ఉన్న జనానికి రెట్టింపు జనం ఇప్పుడక్కడున్నారు. వాళ్లు ఎన్నో వేళాకోళాలాడుకుంటున్నారు. ఎన్నోపాట్లు నవ్వుకుంటున్నారు. రాఘవయ్యని వెక్కిరిస్తున్నారు.

కొంచెం సేపటికి మంటలు చల్లారేయ్. ఆకాశాన్ని వెలుగు తెరతో కప్పేశాడు సూర్యుడు. ప్రపంచం నుంచి మసకచీకటి పారిపోయింది. కాని, రాఘవయ్య మాత్రం ఉన్నపళంగా ఒక్కసారిలేచి లోపలికి వెళ్ళి తలుపు భిడేసువేసుకున్నాడు.

తెలతెలవారుతూంటే, ఎద్దుల గలగల మోతలకీ, కీర్రుమనే గానుగ శబ్దానికి వాళ్లికి మెలకువ వస్తుంది. నూరన్న అప్పుడే నువ్వులూ బెల్లం కలిపి ఆడుతూ అప్పటికప్పుడే ఎన్నో ప్రదక్షిణాలు గానుగని చేయిస్తూ వుంటాడు. బండెడుచాకిరి భార్యదేవాలి. అబ్బాయిలేచి ఆవులికి నీళ్లుపెట్టి, చిప్పెట్టి బయటికిపోవాలి నూనెబిందె పుచ్చుకుని. పొలాలూ, ఊళ్లూదాటి పోవాలి. ఓచిన్న పట్నం చేరుకోవాలి. అక్కడ సరుకు చెల్లుబడి చేసుకోవాలి.

పెద్దపిల్ల అవిటిది. అవస్థ్యురాలు. ఆమెని తిల్లి లేపాలి. నీళ్లుపోయాలి. అన్నంపెట్టి ఓచోట కూచోపెట్టాలి పట్నంనించి తిరిగొచ్చి మళ్లీ అబ్బాయి ఊళ్లోకిపోవాలి. పన్లు చూసుకుని మళ్లీ నువ్వులబస్తా పట్టుకురావాలి.

ఇల్లా జీవితి చక్రం దొర్లిపోతూంటే ఈ ఆలోచన్లే గానుగ తిరుగుతూంటే అతని మెదడులో కూడా అతి వేగంగా ప్రయాణం చేస్తూవుంటాయ్. మంచమంచంమీద అమ్మాయి శివలా పడుకుని వుంటుంది. ఈసురోమంటూ ఎముకలు బయటకొచ్చిన కిరీరాల్తో ఆ రెండెద్దులూ గానుగను లాగుతూ వుంటాయ్. పెళ్లాం చాకీ చెయ్యలేక ఇంట్లో సతిమతిమాడుతూ వుంటుంది.

సంక్రాంతి పండుగ వస్తూంది. వూళ్లో వాళ్ళందరికీ అల్లుళ్లొస్తున్నారు. తినకితిప్ప ఆరోజు ప్రపంచానికి పెద్దపండుగ. తన ప్రయత్నాలన్నీ ఇల్లా నీటగలిసిపోయేయి ఇక తిన కట్లు డెక్కడి. బ్రతుకులో చూడలేవనుకున్నాడు నూరన్న. గానుగకీర్రుమంటూ తిరిగి పోతోంది ఆశబ్దం తన గుండెని వెయ్యిముక్కలు చేస్తున్నట్లనిపించి తుణంలో దానిమీద ఎంతో అసహ్యం వేసింది. కాని మళ్లీ పశ్చాత్తాపపడ్డాడు. తను, తన కుటుంబం ఈ బాడు ఈ కీర్రుశబ్దం మీదే జీవిస్తున్నారు. పక్కనున్న బ్రాహ్మలు ఎన్నోపార్లు వధవ చప్పుడు తెలుపుల వెధవలు జన్మజన్మాలకి పాపంపోదు అంటూ తిడ్డారు. వాళ్ళకేం వాళ్ళు ధర్మశాస్త్రాలన్ని చదువుకున్న పండితులు. వాళ్ళనుదటిమీద విధూతి రేఖలు వాళ్లకి ఎకరాలు సంపాదించిపెట్టాయ్. తన కీర్రుశబ్దం, తన రెండు అస్థిపంజరాలు, తినుకూలిని తిమ కడుపులేపూర్తిగా నిండించుకో లేక పోతున్నారు.

"ఏబులంనూని పోదూ నూరన్నా" గవరయ్య వొస్తూ గోనీమీద కూచున్నాడు. పెళ్ళాన్ని పిల్చాడు నూరన్న. పద్దెన్నం తింటూన్న ఆవిడ చెయ్యి కడుక్కుని వొచ్చి పానీ పెళ్ళిపోయింది.

కాసేపు కబుర్లు చెప్పుకున్నాక "ఏటిరా ఇంకెప్పుడు పెళ్ళి సేత్తావురా పిల్లకి" వెటకారంగా అడిగాడు.

భూమిలోని చిట్టచివర అగాధంలోకి, దట్టమైన చీకటిలోకి వెళ్ళిపోతూన్నట్లనిపించింది. లోకం చెయ్యి కంఠాలతో తన్ని ఎగతాళి చేస్తూన్నట్లనిపించి. "చేద్దాంలేరా. సంబంధాలు వెతుకుతున్నా నేనుమాత్రం గోళ్లు గిల్లుకుంటూ కూచున్నానా" మనసులోని వేదనని, అణచిపెట్టుకుని జాణ్ణి పంపించేపరికి ఆకాశం వర్షించినట్టయింది.

పెద్దబ్బాయికి రాఘవయ్యకీ పోట్లాటజరిగింది. పిసనారి నాన్నను చూసే టప్పటికి అతనికి పట్లు తెలియని కోపం వచ్చింది కొడుకు జీతం కట్టటానికి గింజాకుంటా జేమిటా అనిపించింది కొట్టడానికి సిద్ధమయ్యాడు. వెధవచదువుకి సున్నా పెట్టూ అంటాడు రాఘవయ్య. నీ పేలన్నీ, చచ్చేటప్పుడు మోసుకుపోతావా అని అడిగాడు కొడుకు. కొడుక్కి జీతం కడ్తూంటే పెద్ద వ్యాపారంలో లక్షలు పోయినట్టు బాధపడతాడు తండ్రి.

కొడుకువిని భావాలుగల కాలేజీ విద్యార్థి పైనల్ ఇంగ్లీషు ఆనర్స్ విద్యార్థి పట్నంలోచదువుతున్నాడు. తండ్రి ఏరోజు కారోజే చదువందుకు రాచంకనాకనూ ఏదో పెళ్ళి చేసుకుని నాపక్కన పడుండిరా అంటాడు. ఈ అన్నువాతన భావాలుగల అబ్బాయికి అవి రుచించవ్. వచ్చినపుడల్లా పాట్లాటలు జరుగుతూంటాయ్. నువ్వు చచ్చాక ఈ ఆస్తంతా నేను ముష్టాళ్లకి పంచిపెట్టేస్తాన్లే అని తెగిరిస్తాడు కొడుకు.

కొడుకు తెలివైనవాడు. మంచి భావాలు కలవాడు. తనతండ్రి లాటి వాళ్ళకి అభ్యుదయప్రపంచంలో స్థానం లేదంటాడు. అతనికి ఎన్నో ఊహలున్నాయ్. ఈడబ్బెట్టి, పట్నంలో పెద్దలైబ్రరీ కట్టాలని, ఇంకా ఏవోఏవో ఆశలున్నాయ్. వర్ణాంతర వేదబాలికలతో పెళ్లిజరగాలనే వాంఛ ప్రపంచంమీద పాశ్చాత్య సంస్కృతిలా నాటుకుపోయింది అతని మనస్సులో.

కాలచక్రం, రెండో సంవత్సర పథంలోకి నెట్టుకుపోతోంది. ద్వితీయ సంక్రాంతి పునరాగమనం కాంక్షిస్తూ ఉంది ప్రపంచం నిరీక్షణలో. చలిమంటలు బయల్దేరుతున్నాయ్ ఉదయకాలం వీధులలో. ఈ సంవత్సరంలో ఓచిన్న సంఘటన జరిగింది. వాసులు తన కూతురు పెళ్ళికోసం రాఘవయ్య దగ్గిర తన రెండెకరాల పొలంతో రోళ్ళా పెట్టాడు. ఆర్నెల్లలో తీర్చలేకపోయాడు. హఠాత్తుగా చెల్లంధర పడిపోయింది. స్వభుక్తం చేసుకున్నాడు రాఘవయ్య. వాసులు వాగేంద్రుడైపోయాడు. రాఘవయ్యని ఏ సంజవేళో ఏ పొలంగట్టునో దుడ్డుకర్రతో మింగేద్దామని వేచిఉన్నాడు.

ఈ సంవత్సరంలో నూరన్న కుటుంబంలో పెద్ద మార్పేమీలేదు పెద్ద దిసలుమాత్రం వుండిపోయింది నూరన్న మనస్సులో. ఎక్కడికెళ్ళినా తన కమర్యాద, తిరస్కృతి, అసహేళన, తన వృత్తి మాందామనుకున్నాడు. కాని ఎట్లా? కుటుంబ పోషణకోసం క్రీర శబ్దాన్ని ప్రదక్షిణాన్ని సహిస్తూ—రెండు బాధలు పుట్టినప్పటినించి విశ్వపువెలుగును చూడలేని అమాయిక. చీకటిలోనే రంగురంగుల స్వప్నాలను చూసిన ముగ్ధ. తన కూతురుకు పంథొమ్మిదేళ్ళు నిండేసాయ్. పాలపొంగులాంటి యవ్వనం విశ్వమోహనకరమైన రూపం. ప్రకృతిని పరవశం చేయడానికి జన్మించిన అప్సరసా అనే భ్రమ కల్గించేసోయంగ—తమాజపు ఇనుప పాదాలకింద ఆమె పెళ్ళి నాశనం చేయబడింది. గుడ్డిపిల్ల పెళ్ళికి సామ్మకుమ్మరిస్తే ఏల్తానంటాడొకడు ఎట్లా సొమ్ము తీర్చేది అప్పు తెస్తేకుదిరిపోయాడు లోలోపాల.

పెద్దబాయి, చదువుకోలేదు. పాతికళ్ళు నిండాయి. పెళ్ళాడనంటాడు. చెల్లి పెళ్ళి అవందే చేసుకోనంటాడు. ఈ రెండు తీవ్రమైన వ్యధలు అతన్ని బాధిస్తున్నాయ్.

రాఘవయ్య ఏభయ్య ఎకరాల ఆస్తి పరుడు. పెళ్లాంపోయింది. ఒక్కడే కొడుకు. లక్షరూపాయలు కేష్‌వుంది తాటాకింట్లో తిప్ప ఇంకెక్కడా వుండడు. పిసినారి. నూరన్నకి స్నేహితుడు. నూరన్న తనూ చదువుకున్నారు. నూరన్న వేదతిసం అతనికి బాగా తెలుసు. తీరిక సమయాల్లో నూరన్న వెళ్లబోసుకునే బాధలు శ్రద్ధగా వింటాడు. సహాయం చేద్దామనే ఆలోచన హృదయంలోని ఏ అణువులోనే నాపుట్టగు గ్రంథాలు చదువుకున్నాడు. పలహాలు చెప్తాడు. తర్కశాస్త్రం తుణ్ణం గా తెలుసు. ఇపుడు వేదాంతి పథనలో పడ్డాడు.

ఓ రాత్రి వాసులు రాఘవయ్యగారింట్లో దొంగతనానికి ప్రవేశించాడు. ఇన పెట్టెదగ్గర కెడుతూంటే ఆయన దొడ్లోంచివస్తూండడం చూశాడు. వాసుల్ని ఆయనచూశ్లేదు. ఆయన పరాసరి ఇన పెట్టెదగ్గర పక్క వేసుకున్నారు పక్కవీధిలో హరికథ. కోలాహలం, గావుంది వూరు. ఈతన్ని కత్తితో పొడిస్తే—చిత్రవధ చెయ్యాలి. గూట్లో చేతికి అగ్గిపెట్టె తగిలింది. చలిమంటేసుకుంటాం పేట్టే ఇచ్చుంటే, ఎగిరెగిరిపడ్డాడు. సుశ్రుతిలో మంటలుజ్జ్వలిస్తోచ్చాయ్. పిల్లి అడుగులేసుకుంటూ వెళ్లి కిరసనాయిలు పోసి వెలిగించాడు. ఏమీ ఎరగనట్టు హరికథలో కూచున్నాడు. పావుగంటలో ఆకాశాన్ని మంటలు అంటుకున్నాయి.

వేడిగా వుండడంచూసి రాఘవయ్యబయటికొచ్చాడు. మంటల్నిచూశాడు. వాసులు తొందర్లో తలుపులు వేయడంమర్చిపోయాడు. వీధిలోకివారిపోయి లబోలబో మని ఏడుస్తూకూచున్నాడు వూళ్లో అందరూ, పందిరిదగ్గిరేవున్నారు. మంటలుచూసి పరుగెత్తికొచ్చారు. చాతనయినంత చేయగలిగినంత అర్చారు. వాలిగిట్లు పూర్తిగా భస్మీభూతం అయాయ్. రాఘవయ్యకి మట్టిమిగిలింది. అతి తెలివి రాఘవయ్యకి స్మారకం తిప్పించింది.

నూరన్న ఇల్లు పూర్తిగా కాలింది. గానుగంతా కాలిపోయింది. బూడిదమిగిలింది. అదృష్టవశాత్తూ హరికథవల్ల మూడుజీవాలు బతికాయి. పెద్దబబ్బాయి నూరన్నతో చెప్పి నీనిమూకడతో నినిపట్నం వల్లాడు.

తెలిచ్చారు. రాఘవయ్య కొడుకు చక్కా వొచ్చాడు మేఘాలమీద. నాన్న చచ్చిపోతాడనుకున్నాడు. ఇన పెట్టెలో పెద్దే దొంగలు పట్టేళ్లొచ్చు అని, కాపిడిపట్టెలో తండ్రిదాచిన వాల్గుపేల కాస్—అగ్ని హోత్రుడు మింగేశాడు. రాఘవయ్యని ఆస్పత్రిలోచేర్చారు. కొడుకు దిసులు పడలేదు

నూరన్న కొడుకు యూరు రోజుల యినా తిరిగిరాలేదు. నూరన్న మనసే మ్రోపాలుపోటంలేదు. వాళ్లం దా కాప్రాణాలరచేతిలో పెట్టుకుని వాసులు ఇంటిపంచ నివుంటున్నారు. వూరులోని అగ్ని ప్రమాదవార్త చావుకబురులు వూళ్లన్నీ వాకింది పేపర్లో పడింది.

పదిరోజుల తర్వాత ఓ ఉత్తరంవచ్చింది—కొడుకు దగ్గిర్నుంచి— నాన్నా, నేనాపాటికి చచ్చిపడి సముద్రంలో తేల్తూవుంటా. కారణాలు ఇవి—పెల్లాయి పెళ్లికోసం నువ్వూ టాడిన సంబంధం సంగతి తెలిసింది - అప్పారావు ఆస్తి లేకపోయినా మంచి వాడే—అతనికి రెండు పేలిమ్మని వాళ్ల తల్లిదండ్రులు అడగడంలో తప్పులేదు. లక్షలు లక్షలున్న ధనవంతులే లక్షలడిగినే పాకుతో ఆమెను నమ్మించాడు. ఆవిడ ఆఎండలో తన చీకటిలో కలలు కంటూ అన్నయ కోసం ఎదురుచూస్తోంది.

పరధ్యానం ఫలితంగా వాల్గుపేళ్లు ఓరోజున గానుగలో పడిపోయాయ్. పప్పుపప్పు అయ్యాయ్. ఆ రోజుల్లో భార్య గానుగాడి పాట్లలు నింపింది. తిమ్మ కొడుకు నితిల్చు కొని ఏడుస్తూ కూచున్నాడు. ప్రతిరోజూ, ప్రతిక్షణంమాత్రం ఎవరితోనే చెప్పకుండా వాసులు ఏడుస్తూ వుంటాడు. తిసే వెంకన్న మరణానికి అతని చెల్లెలు ఆజన్మబ్రహ్మచర్యానికి కారణమని ఆకతినుడి ఏడ్చుకి రాత్రిళ్లు కొండరాళ్ళు ద్రవిస్తున్నాయి. వాడి పరితాపానికి పశువులు ఏడుస్తున్నాయ్.

ఆ నూడిళ్ళవెనక రేడియో సంగీతం తన కీర్రుశబ్దాన్ని వెక్కిరిస్తోంది. ఆఅబ్బాయిమాత్రం తన ఊహల్ని గాలికివదలి మేడలో పోయిగా వుంటున్నాడు. రాఘవయ్య రోడ్డు మొహం చూడటంలేదు. పక్కింటిబ్రాహ్మలు ఇల్లమ్మి పోయారు. అయినా రేడియో మోతనుచూసి తనశబ్దం జాలిగా మోగుతూంది. [illegible] తన కొత్త ఎద్దు, [illegible] కొత్తగానుగ, తనకూతురు, పూర్వస్మృతులు నూరన్న మనస్సులో లేపుతూనే వున్నాయ్.

ఈవాటికీ వాసులు ఎవరితో చెప్పకుండా ఏడుస్తూనే వున్నాడు అతను ఎప్పుడు ఏవిధంగా చలిమంటలకు తావటం లేదు.

యూనివర్సిటీ కమిషనుకు ప్రాచ్య పట్టభద్రుల సూచనలు

శ్రీ రామచంద్రాచార్యులు

ప్రాచ్య భాషా పట్టభద్రుల యోగ్యతల్ని నిర్ణయించి వారిపనితీరుకు స్థానమును నిర్ణయించుటకును కొలవనీ సూచనలలో ఒక ప్రణాళికను రూపొందించవలసిందిగా విశ్వవిద్యాలయం ఒక కమీషనును ఏర్పరచి ఆదేశించినట్లున్నూ ఆసంఘం ప్రాచ్య కళాశాలల్ని సందర్శించి ఆయా పండితుల కళాశాలాధ్యక్షుల సూచనలను పొందుచున్నట్లును పత్రికలలో చూస్తున్నాం.

ఈ సందర్భంలో కొందరు కమీషనుకు కింద పేర్కొనబడు సూచనలను చేసినట్లు తెలియవచ్చుచున్నది.

1. కళాశాలల్లో ఆంధ్రోపాధ్యాయులుగా నుండటానికి భాషాప్రవీణ యోగ్యత చాలదు (అడ్మిషన్ టెస్టు పాసయినవారు భాషా ప్రవీణలో ప్రవేశించటంచేత వారికి సంస్కృతజ్ఞానం తక్కువగా నుంటోంది) సంస్కృతంలో మంచి పరిజ్ఞానం లేనిదే తెలుగునయినా చెప్పలేరు గదా! కనుక ఒక విద్యాప్రవీణ యోగ్యత కూడా యుండవలెను. లేదా భాషా ప్రవీణలో సంస్కృతాంధ్రాల్లో రెండింట్లోనూ ప్రథమ ద్వితీయ కక్ష్యల్లో ఉత్తీర్ణులయిన, కళాశాలల్లో ఆంధ్రోపాధ్యాయులుగా ఉండవచ్చును. కాని ఎట్లా అయినా భాషా ప్రవీణలకి సంస్కృతజ్ఞానం తగ్గిపోతోంది గనక విశ్వవిద్యాలయం "భాషా ప్రవీణను తీసేసి" ఉభయభాషా ప్రవీణని పెట్టడం మంచిది.

2 కళాశాలల్లో సంస్కృతోపాధ్యాయులు ఉండటానికి సాహిత్య విద్యాప్రవీణ యోగ్యత ఒక్కటే చాలదు. మరొక విద్యాప్రవీణ యోగ్యతకూడా ఉండాలి లేదా I or II తరగతులలో పాసవనేనా పాసవాలి.

3. కాలేజీల్లో సంస్కృతోపాధ్యాయులుగా ఉండటానికి వ్యాకరణవిద్యాప్రవీణ యోగ్యత కలవారుగాని వ్యాయవిద్యా ప్రవీణ యోగ్యతకలవారుగాని అర్హులు.

పైయోగ్యతలు కలవారిని ప్రాచ్య కళాశాలల్లోనూ ఆంగ్ల కళాశాలల్లోనూ కూడా ఉపాధ్యాయులుగా వేసుకోవచ్చును. వీరికి వేతనాలుగూడా పరైన పద్ధతిలో సమానంగా ఇయ్యాలి.

ఈసూచనల్ని ఎట్టి అభిప్రాయాలతో చేసి ఉంటారో కాని దీనివలన ప్రాచ్యభాషా పట్టభద్రుల కేమియు ప్రయోజనంలేదు. ప్రత్యుత నష్టం కూడాను.

ఒక్కభాషా ప్రవీణ యోగ్యతగల వ్యక్తి తెలుగు చెప్పటానికి తగడా? సంస్కృతజ్ఞానం తెలుగుకి కావాలి కాదనలేదు. కాని ఎంతవరకు అన్న ప్రశ్నేచిక్కు. ఆంధ్రానికి సంబంధించిన వంతవరకేగదా! అలాటి సంస్కృతజ్ఞానం యిప్పుడు లేదూ? సమాస - కారక - విషయాల్లో నేగా సంస్కృత వ్యాకరణావశ్యకత! కారకంలో అయినా తెలుగుకి ఉపయోగించేంతవరకే కాని సర్వం అక్కరలేదుగా! ఆమాత్రానికి 'కౌముది, ఇప్పుడుండ నేఉంది.-ఇల్లా ఉంటే మళ్లీ విద్యాప్రవీణ ఎందుకు?

ఇవాళ క్లాసునుబట్టి అతని జ్ఞానాన్ని నిర్ణయించగలరా? నూడివ తరగతిలో పాసు అయినవాడు కాలేజీల్లో చెప్పలేడూ? అల్లా అయితే అసలు మూడో క్లాసెందు కుంచాలి?-

ఉభయభాషా ప్రవీణని వెనక (ఆంధ్ర) విశ్వవిద్యాలయం యెందుకు తీసేసింది? సంస్కృతాంధ్రభాషల్లో దేనిలోనూ సంపూర్ణప్రజ్ఞుడు కాక పోవుట చేతనా? ఇవా మళ్లీ అది పెట్టటం కూడ్యస్పదంకాదా?

ఇట్టినూచన లివ్వడం హాస్యపాత్రులవటానికేనా? మాతృభాషకు సేవ చేయడానికి బదులు అవమానింపచూస్తారా సోదరులు!-

ఇక సంస్కృతానికి 'సాహిత్య విద్యాప్రవీణ, యోగ్యత చాలదూ? అందున్న తక్కువతనం యేమిటి? అలంకార - సాహిత్యం తక్కువయిందా పిరిదృష్టిలో! సాహిత్యాలంకార ప్రవీణున్ని ప్రాచీనులేఆదరించారే. పలువిధములుగ విజ్ఞాన రేణువుల నాకర్షించదల సాహిత్య విద్యాప్రవీణ యోగ్యత చాలదనడం చాలఅసంగతం. అట్లా అయితే ప్రత్యేకశాస్త్రాలైన వ్యాకరణ, న్యాయ, విద్యాప్రవీణలలో ఉత్తీర్ణులైనవారు ఇంకో విద్యాప్రవీణ యోగ్యత అక్కరలేకుండా సంస్కృతమును చెప్ప వలేగా! సాహిత్య విద్యాప్రవీణకంటె వ్యాకరణ, న్యాయ విద్యా ప్రవీణలకున్న సాహిత్య విశేషం ఏమిటి? ఎంట్రెన్సు అయినాక అతడు చదివే సాహిత్యాలంకార గ్రంథాలు ఏవి? ఈప్రత్యేక విభాగాలతో పాటూ న్యూ (కౌన్యు) బాజ్మయానికేమాత్రం సంబంధం ఉందికి-వాస్తవంగా సాహిత్య విద్యాప్రవీణ యోగ్యతలేని వ్యాకరణ, న్యాయవిద్యాప్రవీణలు సంస్కృతోపాధ్యాయులుగ పనికిరారనడం న్యాయం—మాచారా మన సోదరుల ప్రజ్ఞావిశేషాలు!-ఈ ప్రణాళికను అనుసరించితే సంస్కృతం అభివృద్ధి పొందుతుందని ఆశిట! సంస్కృతి పండితులమై దానిచే మన జీవితమును పోషించుకొనుచు సంస్కృతి మును అభివృద్ధి చేయవలెను! పర్యభాషా జ్ఞానియదిగా నవసంవత్సరం లో సంస్కృతమును చదువుతున్న విద్యార్థులకు గీర్వాణ గ్రంథములను అందోళించడం, వారాని కోసారి సంస్కృతంలో పండితులుపన్యసించి విద్యార్థులను తిర్చిదిద్దు చెయ్యడం, ప్రవీణపరీక్షల్లో సంస్కృతాంధ్రాల్లో మౌఖిక పరీక్షలని పెట్టించడం విద్యాప్రవీణ తరగతులవారికి-జనరల్-నాన్ డిక్లైడు కాంపోజిషన్ పేపరు పెట్టించడం మొదలైన కార్యాలద్వారా కొంతవరకు సూతన ఫక్కీలలో అభివృద్ధి అవడానికి అవకాశం వుండవచ్చును. అంతే కాని ప్రతీ ప్రవీణకీ ఒక విద్యాప్రవీణ తోడని తగల్చకపోతే ఎగరలేనని తిద్వారా సంస్కృతాన్ని అభివృద్ధి చేస్తామనడం మొదటికే ముప్పు తెచ్చుగోవడంఅన్నమాట మూడండీ మనలో చాలమంది భాష్యాంతవైయాకరణులై వాకిట్టుకురి పదినిముసాలు మాటలాడలేమంటే కారణంయేటో? తెలిసే ఉంటుంది. ఇక కమిషనుకూడా యీ ఫలితశూన్యములగు సూచనలను చూసి తనుకూడా యిలాగే అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. ఏమిటంటే—రెండుపైటిల్సంటే డిగ్రీ అంటారుట. ఆ డిగ్రీకలవారు కాలేజీలలో ఉపాధ్యాయులుగ నుండొచ్చునట. అంతే గాని వీరిని 'లెక్చరర్' అని అనరుట

వేతనమునుకూడా దీనికతగినట్టే ఉంటుంది.

ఆహా! చూసేరా! మన స్థానమెట్లా వుందో. సమానములగు ప్రవీణపరీక్షలలో ఒకదానికి కలోకదానికి చేర్పు ఎందుకు? పోనీ రెండూపాసవుతాడను కొండి ఫలితము!.....

ఈతని ఉపన్యాసకుడని యెందుకనగూడదు? అల్లాఅయితే- రెండు ప్రవీణలుపాసయి డిగ్రీఅనిపించు కోవటం దేనికి? చూచితిరా? ప్రాచ్య విజ్ఞాన ఘనులారా? మనపరీక్షల కాట్టి గౌరవము కల్పించబడిందో?—ఎందరు మేధావులు సూచన లనుసరించి యిట్టి యభిప్రాయములను ప్రకటించుచున్నారో యీ ఆంధ్ర మహాజనులు ఈ విషయమున మనలోకొన్ని సూచనల్ని కడ పొందు పరుస్తున్నాను. కమీషను ఈ సూచనల్ని గమనించి తన ప్రణాళికను రూపొందించి విశ్వవిద్యాలయానికి సమర్పిస్తే బాగుంటుంది.

-"ప్రవీణలు, తెలుగు బి. ఏ. లు, తెలుగు యం. ఏ. లు. సంస్కృత బి. ఏ. లు, మొదలైన అన్ని పరీక్షలు తీసేసి అన్నిటినీ కలిపి ఆయాభాగాలు ప్రధానాలు గా ఒకేపేరుతో ఒకేపరీక్ష యేర్పరచుట బి. ఓ. యల్; యం. ఓ. యల్. పలే ఈ కోర్సులు ప్రాచ్యకళాశాలలో నే చెప్పబడాలి. వీటిలో సుతీర్ణులు ప్రాచ్య కళాశాలలలోను ఆంగ్ల కళాశాలలోనూగూడా ఉపన్యాసకులుగ నుండ నర్హులు. అన్ని విభాగములవారూ సమానంగా గణింపబడాలి.

పైవిషయాల్నన్నిటినీ ప్రతి ప్రాచ్య భాషాభిమాని ప్రతి ఆంధ్రుడు ముఖ్యంగా విద్యార్థులు గమనించి విశ్వవిద్యాలయానికి కమీషనుకీ ఎలుకపరిచి ప్రాచ్యభాషలకు తత్పట్టభద్రులకు సముచిత స్థానమును కల్పించి భాషాసేవకులు కావాలని కోరుతున్నాను.

పిట్మన్ షార్టుహాండ్

హిందీత్వరలేఖన్

(రచయిత: సర్ విజల్ పిట్మన్ (ప్రచురణ: సర్ విజల్ పిట్మన్ అండ్ సన్సు: వెలవివ్వలేదు) ప్రాప్తిస్థానం: పీలరు అండ్ కంపెనీ 249 హార్నబీ రోడ్, బొంబాయి. అత్యంత సులభముగ శీఘ్రముగ తగినటువంటిన్నీ, అత్యంత ప్రియమైన పిట్మన్ పద్ధతి ననుసరించి వ్రాయబడిన ఈ పుస్తకము హిందీ షార్టుహాండ్ నేర్చుకోదలచిన వారికి చాల ఉపయుక్తంగ వుంటుంది. పిట్మన్ విధానము అనేక భారతీయ భాషలకు అనువర్తింపబడినదనూ ఈ విధానమునకు మూలపురుషులయిన సర్ విజల్ పిట్మన్ అండ్ సన్సు వారే పుస్తకమును ప్రచురించుటకు ఇదే మొదలనుకుంటాను.

సులభముగ, అత్యంత వేగముగ వ్రాయుటకు అనుకూలను అధ్యాయములు, అభ్యాసములు క్రమబద్ధంగ అనుర్పబడినవి. పుస్తకము ప్రస్తుతపు రాజకీయ హిందీకి అనుకూలముగ వ్రాయబడింది. విద్యార్థులు స్వయంగ కేవలోపాధికి తోడ్పడే ఈ కళను అభ్యసించుటకు వీలుగ అభ్యాసములకు "కీ" కూడ చివర ఇవ్వబడింది. భారత జాతీయభాష అయిన హిందీకి త్వర లేఖనము వ్రాసి ప్రచురించినందుకు సర్ విజల్ పిట్మన్ అండ్ సన్సు వారి రెంటియు అభినందనీయులు. పిట్మన్ విధానమును అనుసరించిన ఇతర భారత భాషలకు కూడ ఇల్లాగే తాము పుస్తకములను చేయగలరని ఆశిస్తున్నాము.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

(స్థాపితము దిశంబరు, 1911)

"భారతదేశపు అన్నిటికంటే పెద్ద జాయింటు స్టాకు బ్యాంకు"

మా హోం సేవింగ్స్ సేఫ్ అక్కౌంట్లు అపూర్వమైన

సౌకర్యములనిచ్చును

పూర్తి వివరములకు మా దక్షిణ భారత బ్రాంచీలకు దేనికైనను వ్రాయండి.

దక్షిణ భారత బ్